


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు : 8


# ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదినికి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలియజేస్తూ జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను, మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# అమ్మవారు ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వైభవంగాదేవశరన్నవ అమ్మవారిరాత్రి ఉత్సవాలు..

సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు






# ఎన్నికలకు బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేయాలి

రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి

మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు

రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు,జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, జెడ్పీ సీఈఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్య లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు,ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వివెస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

స్నేహితుల ఆత్మీయ కలయిక.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 1995–1996. పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు.గతంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న స్నేహితులతో ఆత్మీయులతో మా స్నేహబంధం ఆత్మీయ కలయిక పూర్వ విద్యార్థు ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేస్తున్న మిత్రులందరికీ శుభోదయం. మిత్రులందరు కలిసి పూర్వ విద్యార్థుల గ్రూపును యాడ్ చేసుకుని అందులో అందరినీ పలకరించుకోవటం సమస్యలను పరిష్కరించుకోవడం ఆనందకరంగా ఉన్నది.(05–10–ఆదివారము రోజు) పెంట్లవెల్లి మండల.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుంది కాబట్టి అందరూ పూర్వ విద్యార్థులు పాల్గొనాలని కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. మన ప్రోగ్రామ్ కు ఆరు రోజులు మాత్రమే మిగిలి ఉన్నది. కావున ప్రతి ఒక్కరు కూడా ఐదవ తారీకు వరకు చురుకుగా.ప్రోగ్రాంలో పాల్గొనవలసిందిగా మనవి. మన ప్రోగ్రామ్ కు ఒక ప్రత్యేకత గుర్తింపు ఉంది అదేంటంటే 30 సంవత్సరాల కు చదువుతూ విడిపోయిన స్నేహితులము మళ్ళీ కలవడము ఆనందంగా ఉంది. చౌట చెరువులో స్నానాలు చేసిన బోధించిన సత్యం ఉపాధ్యాయులు చేతి వేలు మధ్యలో పెన్ను పెట్టిన గుర్తులు సాంఘిక శాస్త్రం బోధించిన వెంకటస్వామి ఉపాధ్యాయులు పాఠాలు చదవలేదని భుజముపై కొట్టిన తీపి గుర్తులు. క్లాస్ రూమ్ లో పాటలు ఉపాధ్యాయులు బోధిస్తుంటే కిటికీలో నుంచి లక్ష్మి టాకీస్ సినిమాకు వెళ్ళిన గుర్తులు, పదవ తరగతి చదువుకునే వయసులో చేసిన అనేక చిలిపి పనులు గుర్తు చేసుకోవడానికి అందరి ఒకచోట కలుసుకొని మళ్లీ ఆ గుర్తులను గుర్తు చేసుకోవడానికి.పూర్వ




విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుంది కాబట్టి మన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనకు విద్యాబోధనలు చెప్పిన గురువులను స్టేజి పైకి ఆహ్వానించి ఉపాధ్యాయులకు సాలువ పూలదండలతో విద్యార్థులు సత్కరించడం. స్టేజి పైన విద్యార్థులు గతంలో చేసిన చిలిపి పనుల గురించి సాధించిన విజయాల గురించి ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవడం ఉంటుంది. ఉపాధ్యాయుల ప్రసంగాలు అయిన తర్వాత ఉపాధ్యాయులకు మేము టోలూ విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుకరించడం. ప్రోగ్రాంలో భోజన కార్యక్రమాలు కూడా ఉంటాయి. బగారా అన్నం. పప్పు. టమాట చెట్నీ. సాంబారు. బెండకాయ ఫ్రై. బజ్జీలు. సొంగలు. పెరుగు.బక్షాలు. చిత్రాన్నం. వైట్ రైస్. వెరైటీ భోజనం కార్యక్రమాలు వచ్చిన అతిథులకు ఉంటుంది. అప్పటి విద్యార్థులు ఇప్పుడు యజమానులుగా మారారు పిల్లలు తాతలు తండ్రులు అయ్యారు కాబట్టి ఒక్కసారి మనమందరం కలుసుకొని తీపి గుర్తులను గుర్తు చేసుకోవటానికే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమానికి అందరూ భాగ్యస్వాములు కావాలి.

# ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం

జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 29.** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి జిల్లా నలుమూలల పౌరులను నుంచి వచ్చిన మొత్తం 14 ఫిర్యాదులను స్వీకరించారు ప్రతి పిర్యాదును శ్రద్ధగా పరిశీలించి సంబంధిత విభాగాల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. ప్రజల నుండి ప్రతి సమస్యను గౌరవప్రదంగా విని తక్షణ చర్యలు తీసుకొని త్వరితగతిన న్యాయం జరగేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని



పారదర్శకతతో సేవలు అందించడం పోలీస్ ల ప్రధాన ధ్యేయమని తెలిపారు.జిల్లా ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ భరోసానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ దుర్గమ్మ ప్రత్యేక పూజలు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ

అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన

అన్నప్రసాద వితరణ మాజీ ఎంపీపీ.

సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి దంపతులు

శ్రీ సరస్వతీ దేవి అలంకరణతో అమ్మవారు

**చిన్నంబావి, మండల సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఆలయంలో కొలువైన అమ్మవారు సోమవారం శ్రీ సరస్వతీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ. సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి దంపతులు అర్చకులు పూజారి ఆధ్వర్యంలో గణపతి పూజ అభిషేకం జరిపించారు అనంతరం



అన్నదాన కార్యక్రమంలో అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దేవి దర్శనం చేసుకున్నారు. అన్నప్రసాదం స్వీకరించి ఆనందంగా తిరిగి వెళ్లారు. ఎవరికి ఎలాంటి లోటు లేకుండా అన్నదానాన్ని భవాని మాత బృందం సభ్యులు సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నదాత సోమేశ్వరమ్మ అమ్మవారిని దర్శించి అర్చకుల దీవెనలు పొందారు. వందలమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆర్టిఐ దరఖాస్తుల సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత

:అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ




**గద్వాల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పౌరులు ఆయా శాఖల నిర్దేశిత సమాచారం నిబంధనల ప్రకారం అడిగినప్పుడు నిర్ణీత సమయంలో ఇవ్వడం సంబంధిత అధికారుల బాధ్యత అని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) అన్నారు.సమాచార హక్కు చట్టం కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం గద్వాల ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చాంబర్లో జిల్లా స్థాయి అప్పిలేట్ అథారిటీ,పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో ఆర్టిఐ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయా శాఖల అధికారులను దరఖాస్తుదారులు ఆర్టిఐ ప్రకారం సమాచారం అడిగినప్పుడు నిబంధనల ప్రకారం తమ వద్ద ఉన్న సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వాలన్నారు.ఇదివరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించే వాళ్ళమని,ఇకపై ప్రతినెల సమావేశం ఉంటుందన్నారు.ప్రతినెల ఆయా శాఖలకు ఆర్టిఐ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి,ఎన్నింటికి సమాచారం ఇచ్చారు,అప్పిలేటి స్థాయిలో ఎన్ని ఉన్నాయో సమాచార కమిషనరేట్కు వివరాలు పంపించాల్సి ఉంటుందన్నారు.ఏదైనా శాఖలో పౌర సమాచార అధికారి,సహాయ అధికారి,అప్పిలేటు అధికారుల బదిలీలు జరిగినప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు తప్పులు లేకుండా బోర్డులో రాసి ఉంచాలన్నారు. సమావేశంలో ఏవో భూపాల్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 46 ఫిర్యాదులు



**గద్వాల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను సంబంధిత అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ? అడ్డాకుల కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా శకుంతలమ్మ ?



? **అడ్డాకుల. సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా గుడిబండ తాజా మాజీ ఎంపిటీసీ శకుంతలమ్మకు కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు కావడంతో బీసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం జరిగింది. గత స్థానిక సంస్థల ఎన్నికలలో గుడిబండ, శాఖాపూర్, ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శకుంతలమ్మ 168 ఓట్ల మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై గెలుపొందింది. అడ్డాకుల మండలంలోని ఎంపిటీసీలలో శకుంతలమ్మ ఒక్కరే కాంగ్రెస్ పార్టీ మహిళా ఎంపిటీసీగా గెలుపొందింది. గడిచిన ఐదు సంవత్సరాలనుండి ఇప్పటివరకు ప్రజలతో మమేకమై గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీలో తనకంటూ మంచి పేరు తెచ్చుకుంది. గడచిన 10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తగా సేవ చేస్తూ టిఆర్ఎస్, పార్టీ నాయకులు పార్టీ మారమని ఎన్నో ప్రలోభాలకు గురి చేసినా పార్టీ మారకుండా ఎంపిటీసీగా గెలుపొందారు. ప్రస్తుత రిజర్వేషన్లలో భాగంగా అడ్డాకుల జడ్పిటిసి స్థానం బీసీ మహిళలను వరించింది. గతంలో ఉమ్మడి అడ్డాకుల మండలంలో జెడ్పిటిసిగా ప్రస్తుతం మూసాపేట మండలంలో ఉన్న వేముల గ్రామానికి చెందిన బాల నర్సింలు, మూసాపేట మండల కేంద్రానికి చెందిన విద్యావతమ్మ, పోల్మంపల్లి గ్రామానికి చెందిన రామన్ గౌడ్, అడ్డాకుల మండలం పెద్ద మునగాలచేడు గ్రామానికి చెందిన తాజా మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డిలు జడ్పీటీసీలుగా గెలుపొందారు. ప్రస్తుతం గుడిబండ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపిటీసీ శకుంతలమ్మకు అడ్డాకుల జెడ్పిటిసిగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ నుండి అవకాశం ఇవ్వాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని గుడిబండ గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉత్తమ రీజియన్ చైర్ పర్సన్ అవార్డు అందుకున్న

**డాక్టర్. తెప్ప శ్రీనివాస్**
**-హర్షం వ్యక్తం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు**




**నాగర్ కర్నూల్ : 29 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలను అందించిన లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్.తెప్ప శ్రీనివాస్ ఉత్తమ రీజియన్ చైర్ పర్సన్ అవార్డు అందుకున్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ 320 ఆధ్వర్యంలో హైదరాబాద్ కర్మన్ ఘాట్ లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ లో లయన్స్ క్లబ్ 320- శ్రీ చక్రి ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన వారిని అవార్డులతో సత్కరించారు. ఇందులో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను అత్యుత్తమ సేవలు అందించిన రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్. తెప్ప శ్రీనివాస్ కు ఉత్తమ రీజియన్ చైర్ పర్సన్ అవార్డు ప్రధానం చేసి సత్కారించారు.రీజియన్ చైర్పర్సన్ గా 11 క్లబ్ లు,800 మంది లయన్స్ మెంబెర్స్ ద్వారా మారుమూల గ్రామాలలో సమాజ సేవలైన విద్య, వైద్య,ఆరోగ్య,రక్త దానం,కంటి పరీక్ష, దయాబేటిక్ క్యాంపులు, పాఠశాలలకు నీళ్లట్యాంకుల వితరణ, ఓల్డ్ ఏజ్ హోమ్స్ లలోఅన్నదాన కార్యక్రమాలు, నిత్యావసర సరకుల పంపిణి, ముఖ్యంగా క్లబ్స్ ధ్వారా "మీల్స్ ఆన్ వీల్స్"కార్యక్రమాలు, బస్టాండ్ మరియు ఆసుపత్రులలో వేల మంది పేదలకు అన్నదాన కార్యక్రమాల వంటి అనేక సమాజసేవ కార్యక్రమాలు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడంతో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320-అధర్యంలో లయన్ డాక్టర్.తెప్ప శ్రీనివాస్ కి డిస్ట్రిక్ట్ గవర్నర్లు కోటేశ్వర్ రావు,డాక్టర్ మహేందర్ కుమార్ రెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ రీజియన్ చైర్పర్సన్ అవార్డు తొ సత్కారించారు.అనంతరం అవార్డు అందుకున్న లయన్ తెప్ప శ్రీనివాస్ ను రీజియన్ లోని లయన్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.


# అకాల వర్షానికి కూలిన ఇల్లు



పెబ్బేరు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ): పెబ్బేరు పట్టణంలోని బునియాదిపురం గ్రామానికి చెందిన అమ్మటి రాజు చంద్రయ్య అయినటువంటి వారి ఇల్లు కూలిపోవడం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం తీవ్ర ప్రభావం చూపింది మట్టి ఇల్లు కావడంతో వర్షం దాటికి పూర్తిగా కూలిపోయింది ఈ ఘటనతో ఆ కుటుంబం నిరాశ్రయులయి కన్నీటి పర్యంతమైంది రాజు కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేయాలని కోరుతున్నారు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

## బెదిరించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

**మీడియా సమావేశంలో మాట్లాడిన బిజెపి నాయకులు**



**నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి సెప్టెంబర్29:**నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో రమేష్ నాయక్ అనే వ్యక్తి ఆదివారం రోజు సూసైడ్ నోట్ రాసి అదృశ్యమయ్యాడు .అప్పు ఇచ్చిన వ్యక్తులు తనపై మానసిక ఒత్తులు తీసుకొచ్చి వివిధ అంశాలకు గురి చేస్తున్నారని అదేవిధంగా మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటానని 17 పేజీల మరణవగ్మూలం రాసి కనిపించకుండా పోయిన అంశం సోషల్ మీడియాలో హల్చల్ గా కొనసాగింది. ఈ 17 పేజీలో రమేష్ నాయక్ ఆత్మహత్య వాగ్మూలంలో ఇద్దరు మైనార్టీ వ్యక్తులు తమ మతంలోకి రావాలని రాసుకోచ్చారు.ఈ అంశంపై బిజెపి సీనియర్ నాయకులు సిపిరి వెంకటయ్య ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇటువంటి వాటికి కారణమైన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక సాధారణ వ్యక్తి ఆత్మహత్య చేసుకునే విధంగా ఒత్తిడిలు తీసుకువచ్చిన తాజుద్దీన్ మరియు యాసిన్ అనే వ్యక్తుల పై ఇప్పటికి పోలీసులు కేసు నమోదు చేయకపోవడం చర్చనీయాంశంగా ఉందని బిజెపి మండల అధ్యక్షుడు భవాని శంకర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ దుర్ఘటనకు కారణమైన వ్యక్తులపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజా బద్దంగా పోరాడటం జరుగుతుందా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షులు డి కె భరత్, కృష్ణ, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు

## మద్దూర్ మహిళా సమైక్యలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్29: నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ అని కొనియడారు. ప్రకృతి పరంగా వికసించిన వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మ పండుగను దేశంలో ఎక్కడ లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరుపుకోవడం మన అదృష్టమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ సంబరాల అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ప్రత్యేకంగా సూచించినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ఏపిఎం కృష్ణవేణి, అధ్యక్షురాలు పద్మా బాయ్, కార్యదర్శి భాగ్యమా, కోశాధికారి శశికళ, సీసీలు సందప్ప, వెంకటయ్య, మాణిక్యప్ప, వివోఏలు మండల సమాఖ్య సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైల్వే అండర్ బ్రిడ్జిల వల్ల ప్రజలకు తప్పని తిప్పలు

**-అండర్ బ్రిడ్జిలో నీరు ఆగడంతో ప్రజలు రైలు పట్టలపై దాటుతున్నారు**
**-ఈ కష్టాలు ఎప్పుడు తీరేది ప్రజలకు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)** సౌత్ రైల్వే జోన్ అధికారులు తమకు అనుకూలంగా రైల్వే అండర్ బ్రిడ్జిలు నిర్మించడం జరిగింది.ఆ రైల్వే అండర్ బ్రిడ్జిల్ నిర్మించడంతో వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని దాటవలసి వస్తుంది.రైల్వే శాఖ అధికారులు తమకు అనుకూలంగా రైల్వే అండర్ బ్రిడ్జిలు నిర్మించుకోవడం జరిగింది. బాగానే ఉంది కానీ ప్రజలకు తప్పని తిప్పలుగా ఎదురైంది రైల్వే శాఖ అధికారులు తమ స్వార్థం కోసం బ్రిడ్జిలు వేయడం జరిగింది.ఆ బ్రిడ్జి వల్ల ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్నాయి వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అండర్ బ్రిడ్జిలో వర్షం నీళ్లు ఆగడంతో ప్రజలు ఏమి చేయలేక తమ వాహనాలు రైలు పట్టాలపై దాటించడం జరుగుతుంది.అదే సమయంలో రైలు వచ్చిందంటే తమ ప్రాణాలు గాల్లో కలిసిపోయే పరిస్థితి ఏర్పడుతుంది అంత మాత్రమే కాకుండా ఆ అండర్ బ్రిడ్జిల్ నిర్మించడంతో చాలావరకు ప్రజలకు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి.కాబట్టి రైల్వే శాఖ అధికారులు



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చేయాలని కోరుతున్నారు.వారి అనుకూలతను బట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు రైల్వే శాఖ అధికారులు అండర్ బ్రిడ్జిల్ నిర్మించడంతో మంచిగానే ఉంది కానీ అండర్ బ్రిడ్జిల్లో నీరు ఆగకుండా దానికి తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచిది అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఎందుకంటే వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు ప్రాణాలు అరచేతులో పెట్టుకొని దాటవలసి వస్తుంది ఎందుకంటే నీరు ఆగడంతో వాహనాలు గాని మనుషులు నడుచుకుంటూ వెళ్లడానికి గాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ఉచిత కంటి శుక్లాల శిబిరం విజయవంతం

**-ఆపరేషన్ లకు 23 మంది ఎంపిక**
**-వైద్యాధికారి నీరజ్ కుమార్**

**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ కలిసి సంయుక్తంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గది నెంబర్ 102 లో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి శుక్లాల పరీక్షా శిబిరాన్ని స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి గాయాలు, వయసు రీత్యా కంటి శుక్లాలు ఏర్పడతాయని, ముఖ్యంగా వృద్ధులలో కంటిలో శుక్లాలు ఏర్పడడం వల్ల తాత్కాలిక అందత్వం కలుగుతుందని, ఇది కేవలం శస్త్ర చికిత్స నిర్వహించి ఐ.ఓ.ఎల్.అమర్చడం ద్వారా చాలా సులభంగా సరిచేయవచ్చని అన్నారు.నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలోని ఆరోగ్య సిబ్బంది తమ పరిధి లోని గ్రామాలలో కంటిలో శుక్లాలు గల అనుమానితులను గుర్తించి జిల్లా మరియు డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసే కంటి పరీక్ష శిబిరానికి తరలించాలని,ప్రభుత్వం నిర్వహించే ఉచిత కంటి శిబిరాల తేదీలను మహిళా ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పట్టణ, గ్రామ, ట్రైబల్ ఆవాస గ్రామాలలో 50 సంవత్సరాల పైబడిన వారిని ముఖ్యంగా గుర్తించి పంపించాలని ఆయన కోరారు.నేటి కంటి పరీక్షా శిబిరంలో



68 మందిని పరీక్షించి,అర్హులైన 23 మందికి ప్రాథమికంగా రక్త పోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి మహబూబ్ నగర్ ఎనుగొండ లోని లయన్ రాంరెడ్డి కంటి హాస్పిటల్ కు ప్రత్యేక అంబులెన్స్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారులు కొత్త బాలాజీ, వీరమళ్ళ, వెంకటస్వామి, వైద్య ఆరోగ్య సిబ్బంది నర్సింహా, శ్రీనివాసులు, సుకుమార్ రెడ్డి, కేశవులు, ప్రకాష్ ,రమేష్, వివిధ గ్రామాల రోగులు పాల్గొన్నారు.

# స్కూల్లో తలదాచుకుంటున్న బాధిత కుటుంబం

**-భారీ వర్షాలకు కూలిపోయిన పూరి గుడిసే**
**-దాతల కోసం ఎదురుచూస్తున్న బాధితుడు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 29:**మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూరి గుడిసె కూలిపోవడంతో అదే గ్రామంలో గవర్నమెంట్ స్కూల్లో తలదాచుకుంటున్న బాధిత కుటుంబం. జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన జి. ఆశీర్వాదం గత కొన్ని సంవత్సరాలుగా తమ పరిస్థితి బాగా లేకపోవడంతో పూరి గుడిసెలో తమ కుటుంబంతో ముగ్గురు పిల్లలు భార్యతో కలిసి నివాసం ఉంటున్నారు. కానీ గత




మూడు రోజుల నుండి బారి వర్షాల కారణంగా పూరి గుడిసె కుప్ప కూలిపోయింది. కటిక పేదరికంలో ఉన్న ఆశీర్వాదం తన గుడిసె కూలిపోవడంతో ఉండటానికి నిలువ నీడ లేకుండా పోయింది దీంతో బాధితుడు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో భార్యా పిల్లలతో కలిసి తలదాచుకున్నాడు. జిల్లా అధికారులు నాయకులు ఇప్పటికైనా స్పందించి తమకు సహాయం చేయాలంటూన బాధితుడు. ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకుంటే ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు

## ? అడ్డాకులలో బతుకమ్మ సంబరాలు



**? అడ్డకుల. సెప్టెంబరు 29 ( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారు చేసి గ్రామంలోని వీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అనంతరం మహిళలు, సంత బజారులో బొడ్డెమ్మలు వేశారు. బతుకమ్మ పాటలకు పిల్లలు డాన్సులు చేశారు.

## ప్రపంచ హృదయ దినోత్సవం.




**కొల్లాపూర్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.** ప్రపంచ హృదయ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 29 న జరుపుకుంటారు. దినోత్సవమును ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఈ రోజున ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుంటారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్29: నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి, అమ్మిరెడ్డి పల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం పరిశీలించారు. అప్పక్ పల్లి గ్రామంలో ఓ ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచిన ఆ ఇంటి లబ్ధిదారురాలిని అభినందించారు. అప్పక్ పల్లి గ్రామానికి మొత్తం 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 16 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవల్, స్లాబ్, లెంటల్ లెవల్ లో కొనసాగుతున్నాయని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. మిగతా 34 మంది లబ్ధిదారులు ఇంకా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించలేదని, వారు కూడా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు పీడీ తెలిపారు. అలాగే అమ్మిరెడ్డి పల్లి గ్రామానికి మంజూరైన 15 ఇండ్ల నిర్మాణాలు కూడా వివిధ దశల్లో బేస్ మెంట్ లెవల్ లో కొనసాగుతున్నాయని ఆయన కలెక్టర్ కు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నారాయణపేట మండలం పురోగతి లో ఉండటంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారు ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**
**అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి**
**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**
**వైభవంగాదేవశరన్నవ అమ్మవారిరాత్రి ఉత్సవాలు..**
**సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భక్తులకుదర్శనమిచ్చారు అమ్మవారు ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ పురపాలక సంఘం ఛైర్మన్ లు శ్రీశైలం, సత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారిని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశు ్యలకు దాన ధర్మాలు చెయ్యడం పుట్టుక తో నేర్చుకున్నారు అని, ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గోప్ప విషయం అని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మొక్కుకున్నామన్నారు.ఆదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణి గీతా రెడ్డి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగింది అన్నారు. ఆనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ , పెద్ద సంఖ్యలో మహిలలు పాల్గొని అమ్మవారి కి వాడి బియ్యం కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు విజయ్ గౌడ్, బాలయ్య, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, రామకృష్ణ,కిషోర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదినికి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలియజేస్తూ జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను, మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన 127 జి.పి.లలో, 1130 వార్డు లు, రెండవ విడతగా 157 జి.పి.లు,1356 వార్డ్ లు, మూడవ విడత 139 జి.పి.లు 1188 వార్డ్ లలో, ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సి. ఎన్నికలు మొదటి విడతగా 89 ఎం.పి.టి.సి.లు, రెండవ విడతగా86 ఎం.పి.టి.సి.లకు నిరవించనున్నట్లు తెలిపారు. ఎన్నికలపై ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, బ్యాలెట్ బాక్స్ లు,పోలింగ్ సిబ్బంది సరిపడా ఉన్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా, కచ్చితంగా అమలు చేసే విధంగా సంబంధిత అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం నోడల్ అధికారులతో వారు చేయవలసిన పనుల గురించి వివరించారు. శిక్షణ కు హాజరు కాని వారికి మరో విడత శిక్షణ నిర్వహించాలని సూచించారు. ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఎస్.పి.డి.జానకి, అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి. సి.ఈ. ఓ వెంకట రెడ్డి, డి.పి. ఓ పార్థ సారథి, ఆర్.డి. ఓ నవీన్, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆయుధ పూజలు

**-గైనకాలజీ విభాగంతో బతుకమ్మ ఆటలు**



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 29** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సోమవారం దుర్గాష్టమి సందర్భంగా గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆపరేషన్ థియేటర్, ప్రసూతి గది విభాగంలో ఆయుధ పూజలు నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి,ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి,గైనకాలజి ప్రొఫెసర్ డాక్టర్.నీలిమ వారిచే పురోహితులు కురవి జయంత్ కుమార్ వేద మంత్రోచరణాల మధ్య వైద్యులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గా అమ్మవారి కృపతో ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న రోగులు స్వస్థతతో ఇంటికి వెళ్లాలని,ఏలాంటి విఘ్నాలు జరగకుండా నిరంతరం ఆరోగ్య సేవలు కొనసాగే విధంగా చూడాలని అమ్మవారిని వైద్యులు కోరారు.అనంతరం ప్రసూతి విభాగం,వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఆస్పత్రి ఆవరణలో మహిళలచే బతుకమ్మ ఆటలు పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా.వి.నీలిమ,ప్రొఫెసర్ డా.సుప్రియా,ప్రొఫెసర్ డాక్టర్ ధీరజ్,స్త్రీ వైద్య నిపుణులు డా.శ్రావణి,డా. సాత్విక,వైద్యులు, నర్సింగ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జోరు వర్షంలో బతుకమ్మ సంబరాలు

**-బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. జోరుగా కురుస్తున్న వర్షాన్ని కూడా ఏమాత్రం లెక్కచేయకుండా మంత్రి వాకిటి శ్రీహరి,వాకిటి లలిత దంపతులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా మణులతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాంలీలా మైదానంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయగా ఊహించని స్థాయిలో భారీ వర్షం కురిసినా మహిళలు అదే స్థాయిలో హుషారును చూయిస్తూ బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. వారితో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు సైతం జోరున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక పూజలు నిర్వహించి, బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. బతుకమ్మ దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, సుభిక్షంగా పంటలు పండి ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న సోదరీమణులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏపిఎం శ్రీనివాసులు , మహిళా సమైక్య సంఘాల సభ్యులు , మున్సిపల్ ఆర్పీలు , మక్తల్ మున్సిపల్ పట్టణ మహిళలు ఇతర అధికారులు, సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికలకు బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలి

: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
రెండు దఫాలుగా ఎంపిటిసి ,జడ్పిటిసి,
మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్29:** రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు,జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, జెడ్పీ సీఈఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు,ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వివిఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో 13 జడ్పీటీసీ, 136 ఎంపీటీసీలకు గాను రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే జిల్లాలోని 272 గ్రామ పంచాయతీలకు గాను మొదటి విడతలో 67 , రెండో విడతలో 95, మూడో విడత లో 110 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి కి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి )అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ సూచించారు. కోడ్ అమల్లో వచ్చిందని వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు. ఈ రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించాలి

-ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** తెల్కపల్లి మండలం దాసుపల్లి గ్రామంలోని కళాశాల ప్రాంగణంలో శంకర్ నేత్రాలయ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరం కార్యక్రమంలో మ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని శ్రీమతి శ్రీ చీమర్ల జగదీశ్వర్ రెడ్డి హేమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత సేవలు అందించడం పట్ల ఎమ్మెల్యే గారు హర్షం వ్యక్తం చేస్తూ,ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు చేయాలని అన్నారు. ప్రజలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యుల బృందానికి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## జ్ఞాన సరస్వతి దేవాలయంలో మహా సరస్వతి పూజలు

-108 చిన్నారులకు అక్షరాభ్యాసం,9 మందికి అన్నప్రాస



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ, రోజు సోమవారం అమ్మవారు మహాసరస్వతి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన 108 మంది చిన్నారులకు అక్షరభ్యాసం, 9 మంది చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమం జరిగినట్లు శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం, కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు విశ్వనాథం మాట్లాడుతూ శరణ్ నవరాత్రి ఉత్సవాలలో మూల నక్షత్రం విశేషమైనదని, అమ్మవారిని ఈరోజు పూజించినా, దర్శించినా పుణ్యఫలితం దక్కుతుందని, ఈ రోజుఅక్షరాభ్యాసం చేసుకున్న వారికి విజ్ఞానం బుద్ధి, వికాసం,ఐశ్వర్య ప్రాప్తి లబ్ది చేకూరుతుందన్నారు. భక్తులందరికీ నిత్య అన్న ప్రసాద కమిటీ ద్వారా 1,800 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు నరహరి బాలస్వామి,దొడ్ల ఇందుమతి, సోమిశెట్టి రవికుమార్, మిడిదొడ్డి శివశంకర్, మిడిదొడ్డి పాండు, కన్నెమ్మ, అనాధ బాలల కమిటీ అధ్యక్షులు దొడ్ల నారాయణరెడ్డి, ఆలయ పూజారులు నవీన్ కుమార్, పవన్ కుమార్,నితీష్ శర్మ,సిబ్బంది భూపాల్ రెడ్డి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాకు ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లు

-కలెక్టర్ ను కలిసి బాధ్యతలు స్వీకరించిన నూతన డిప్యూటీ కలెక్టర్లు



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** ఇటీవలే తెలంగాణ గ్రూప్-1 ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించి ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ లను రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లాకు కేటాయించింది. నల్గొండ జిల్లా మిర్యాల గూడ పట్టణానికి చెందిన పి.పి..హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయిలో 6వ, ర్యాంకు సాధించారు. అదే జిల్లా మిర్యాలగూడ మండలం కుట్రాల్ పాల్ గ్రామానికి చెందిన టి.అశోక్ 124వ, ర్యాంకు సాధించారు. ఇద్దరూ డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికై మొదటి నియామకంగా నాగర్కర్నూల్ జిల్లాకు వచ్చారు. సోమవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రజలకు దగ్గరగాఉండి సేవ చేయాలని, పరిపాలనలో పారదర్శకత పాటించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

దుర్గామాతను దర్శించుకున్న ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ లావణ్య కృష్ణ ప్రసాద్ యాదవ్ దంపతులు

**చిన్నంబావి మండలం సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి. మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో శ్రీరామ్ యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహ దాత ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి లావణ్య కృష్ణ ప్రసాద్ యాదవ్ దంపతులు కుటుంబ సభ్యులు దేవి శరన్నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజు దుర్గమ్మ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. దుర్గామాతను దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మంగళహారతి ఇచ్చి, అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ… దుర్గామాత ఆశీస్సులతో లక్ష్మీపల్లి గ్రామం ఉమ్మడి మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా



ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీర్వాదాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో అభివృద్ధి చెందాలని యువత భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా మారేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నట్లు ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యూత్ సభ్యులు యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# డైలీవేజ్ వర్కర్ల సమస్య పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి

›18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న స్పందించని ప్రభుత్వం
›దసరా పండుగకు పస్తుల్లో ఉండాలా
›జీవో నెంబర్ 64లో రద్దు చేయాలి
›జిల్లా డిటిడిఓ ఫిరంగి కి సమస్యలతో కూడిన వినతి పత్రం
›సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ లో డైలీ వైస్ వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని సిఐటీ యు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. డైలీ వేజ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కర్లు గత 18 రోజులుగా సమ్మె చేస్తుంటే సమస్య




పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని వెంటనే వారి యొక్క ప్రధానమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఒకపక్క గత ఎనిమిది నెలల నుంచి జీతాలు లేక కుటుంబం గడవలేక తీవ్రమైన ఇబ్బంది పడతా ఉంటే మరోపక్క వస్తున్న వేతనాలను తగ్గిస్తూ జీవో నెంబర్ 64ను తీసుకురావడం దుర్మార్గం అని ఆ జీవో వలన గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఒక్కొక్కరికి 45 వేల రూపాయలు వేతనాలు తక్కువ అయ్యాయని ఇది చాలా దుర్మార్గమని తగ్గించిన జీతాలు తెచ్చిన జీవోను రద్దు చేస్తూ పాత పద్ధతిలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వర్కర్స్ ద్వారా ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు కూలిపోతే అక్కడ వచ్చేటట్లు ఉంటే అధికారులకు అంట వండితే వారికి కూడా రోజువారిగా వేతనాలు ఇస్తామని పనిచేయించుకుని ఇప్పటివరకు ఇవ్వలేదని మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం వచ్చినప్పుడు అక్కడ వంట చేస్తే రోజువారీ కూలీ అవి ఇవ్వలేదని వాటిని కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో డైలీ వేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇస్తున్నారని ఒక్కో జిల్లాల్లో ఒక్కో విధంగా ఉందని నల్గొండ జిల్లాలో టైమ్స్ కేల అమలవుతుందని నాగర్కర్నూల్ జిల్లాలో అమలు కావట్లేదని అందరికీ టైం స్కేల్ అమలు అయ్యేటట్టుగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగాలే తప్ప వస్తున్న వేతనాలని తగ్గిస్తూ జీవోలు తీసుకురావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు కానీ కార్మికులకు కాంట్రాక్టు ఉద్యోగులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని అన్నారు. డైలీ వేర్ వర్కర్ల ప్రధానమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని సందర్భంగా వారు హెచ్చరించారు. ప్రస్తుతం హాస్టల్లో మెనూ పెరగడం వల్ల అదనపు వర్కర్లను తీసుకోవాల్సి ఉండగా ఉన్న వర్కర్లకి పని భారం పెంచుతూ పనిచేయడం దుర్మార్గమని అన్నారు గత ఎనిమిది నెలల నుండి వేతనాలు లేక దసరా పండుగలో కుటుంబం ఆనందంగా ఉండాల్సినటువంటి సందర్భంలో దుఃఖంతో కుటుంబం అంతా బాధతో పండగ చేయలేని పరిస్థితిలో ఉందని వారి యొక్క ఆవేదనలను అర్థం చేసుకోవాలని వారు అన్నారు. 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయకుండా డైలీ వైస్ వర్కర్లని కాంటినెంట్ వర్కర్లని అవుట్ సోర్సింగ్ అని రకరకాల పేర్లతో వారిని పిలుస్తూ వ్యక్తి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. రాబోయే కాలంలో పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయకులు భరత్ పద్మ అంజనం యాదమ్మ బాలమణి బాలమ్మ తదితరులు ఉన్నారు

# ఆర్ఎస్ఎస్ స్థాపించి విజయదశమితో వంద సంవత్సరాలు పూర్తి

**సంఘం 100 ఏళ్ల హిందూ రాష్ట్రమనే మహా స్వప్నానికి కొత్త దశ!**

**1925లో నాగపూర్ లో నాటిన ఒక చిన్న విత్తనం నేడు శతాబ్దం పూర్తి చేసిన విశాల మహావృక్షం!**





**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల్లో గ్రామంలో నెలకొల్పిన దుర్గాదేవి మండపం దగ్గర ఆర్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిందూ సంఘటన-చీలికలతో ఉన్న సమాజాన్ని ఒకే శక్తిగా మలచడం. సాంస్కృతిక పునరుజ్జీవనం- హిందుత్వంను జీవన విధానంగా నిలబెట్టడం. 1925 సంవత్సర విజయదశమి నాడు స్థాపించబడి, 2025 సంవత్సర విజయదశమి తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డాక్టర్ జీ, గురుజీ, భారత మాత చిత్రపటాలతో పూలమాలతో అలంకరించి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం పూర్వ ఆర్ఎస్ఎస్ కార్యకర్త మేకల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.... ఆర్ఎస్ఎస్ అంటే వ్యక్తిత్వ నిర్మాణం క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సేవతో నిండిన జీవితం. శతాబ్దం పూర్తి కావడం అంటే ఇది ఒక ముగింపు కాదు, ఒక కొత్త ఆరంభం. అఖండ హిందూ సమాజం కోసం శతాబ్దపు శంఖనాదం. భవిష్యత్తు భారత్ శక్తివంతమైన, ఐక్యమైన, అజేయమైన భారత్ కోసం మార్గదర్శనం. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భారత ఆత్మకు 100 ఏళ్ల గాథ వ్యక్తిత్వ నిర్మాణం- హిందూ సంఘటన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్ల యాత్ర 1925లో నాగపూర్లో ఒక చిన్న విత్తనం నాటబడింది. అది కేవలం ఒక సంస్థ కాదు ఒక జీవన దిక్సూచి. నేడు అది కోట్లాది హృదయాలను మలిచిన విశాల వటవృక్షం. 1925లో పరమ పూజ్య డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించిన సంఘ్ ఆ సమయంలో ఒక చిన్న కిరణం మాత్రమే. కానీ నేడు అది కోట్లాది స్వయంసేవకుల అది ఒక ఆలోచన, ఒక ఆత్మవిశ్వాసం. అది శక్తి, సేవ, శిక్షణ, క్రమశిక్షణల కలయిక. అది హిందూ సమాజానికి ఐక్యత ఇచ్చిన ఆధారశక్తి. 100 ఏళ్ల కృషి లక్షల స్వయంసేవకులు, వేల సేవా ప్రాజెక్టులు విద్య, ఆరోగ్యం, గ్రామాభివృద్ధి, సాంస్కృతిక పునరుద్ధరణలో అసాధారణ కృషి హిందూ సమాజానికి ఒకే గొంతుక, ఒకే హృదయం ఇచ్చిన ఉద్యమం. నిస్వార్థ జీవనాన్ని కొనసాగిస్తూ, దేశమాత ను కొలుస్తూ, త్యాగని కల్గి ఉండే సంఘ్ కార్యకర్తలే అసలైన దేశభక్తులు అని అన్నారు. వ్యక్తి శీలమే జాతి ప్రగతికి మూలం కాబట్టి వ్యక్తి లో నైతికత పెరగటమే అసలైన దేశ అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమానికి వక్త గా విచ్చేసిన పాలమూరు విభాగ్ సంఘచాలక్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ…సమాజంలో ప్రవర్తన పరివర్తన కోసం గత 100 సంవత్సరాలుగా దీర్ఘ కాలిక లక్ష్యం తో పనిచేస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఎన్నో సమరసతను పాటిస్తూ, కులరహితమైన సమాజాన్ని ఏర్పరచాలి, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పరచాలి, కుటుంబ వ్యవస్థను క్షీణించకుండా కాపాడుకోవాలన్నారు. వ్యక్తి, వ్యక్తి కి మధ్యలో బంధు భావన ఉండాలి అన్నారు. శతాబ్ది సందర్భంగా జరిగే ప్రతీ ఉత్సవం లో అందరూ పాల్గొనాలని అన్నారు.

# జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

స్థానిక సంస్థలకు ఎన్నికలకు పూర్తిస్థాయిలో
సంసిద్ధంగా జిల్లా యంత్రాంగం
బాలెట్ బాక్సులు,పోలింగ్ కేంద్రాలు పూర్తిగా ఏర్పాటు
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని,ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల నిర్వహణ,మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు,లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ దేవసహాయం, డిప్యూటీ కలెక్టర్లు కె. హర్షవర్ధన్, టి.అశోక్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు, .రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ప్రకటించిందని ఎంపీటీసీ, జడ్పీటీసీ గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో నిర్వహించనున్నారు.తొలి రెండు దశల్లో ఎన్నికలు, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు,ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనానియమావళి అమలు,లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై దిశానిర్దేశాలు ఇచ్చింది. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై కలెక్టర్లు, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించింది. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎన్నికల నియమావళి అనుసరిస్తూ, ఎన్నికలు రెండు విడతలలో జరుగుతాయని, మొదటి విడతలో 109 స్థానాలు, 9 స్థానాలకు, బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, తాడూర్, తెలకపల్లి, కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, వంగూర్ మండలాల్లో ఎన్నికలు జరుగుతాయని, రెండో విడతలో 105 స్థానాలు, 11 స్థానాలకు అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, పదర, లింగాల, ఉప్పునుంతల, చారకొండ, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారని, బ్యాలెట్ బాక్సులు,సిబ్బంది నియామకం, మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని, పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, పెంట్లవెల్లి, కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో 151 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతాయి. రెండో విడతలో అచ్చంపేట, కల్వకుర్తి పరిధిలోని అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల్, పదర, ఉప్పునుంతల, చారకొండ మండలాల్లో 158 గ్రామ పంచాయతీల్లో, మూడో విడతలో కల్వకుర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల పరిధిలోని కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ, వంగూర్, తాడూర్, తెలకపల్లి మండలాల్లో 151 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, నూతన డిప్యూటీ కలెక్టర్లు పి. హర్షవర్ధన్, టి.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ కన్నా పవర్ ఫుల్ అయినది బ్యాలెట్.

గురు చూసి పట్టుకో గ్రామ అభివృద్ధి చేసుకో.




**కొల్లాపూర్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.** మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాలలో ఓటు అనే ఆయుధాన్ని సరైన పద్ధతిలో మంచుకొని సరైన నాయకున్ని ఎంచుకొని గ్రామ అభివృద్ధి .రానున్న ఎంపిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో కద్దారు బట్టలు వేసుకొని రోడ్లమీద తిరిగి పొంకానాలు కొట్టే వాడికి కాదుఓటువేయవలసింది.కాలిన కడుపు విలువ పేద ప్రజల బతుకు విలువ ఊర్లో ఉన్న సమస్యల గురించి తెలిసిన వారిని ఎన్నుకుందాం, మీ అమూల్యమైన ఓటును కోటార్ సీసాకో సారా తర్వాత మనల్ని దోచుకోవాలని చూస్తారు.పార్టీలు ముఖ్యం కాదు ప్రజా సంక్షేమం ముఖ్యంప్రలోభాలకు లొంగకుండా కుల మత వర్గ వర్ణ భేదాలు చూడకుండా, సమర్థవంతమైన నాయకుడికి ఓటు వేయండి. బుల్లెట్ కన్నా పవర్ ఫుల్ అయినది బ్యాలెట్. మీ ఓటు కూడా తుపాకీ బుల్లెట్ మాదిరిగా పవర్ ఫుల్ గా ఉంటుంది గురి చూసి కొట్టండి గ్రామం అభివృద్ధి చేసుకోండి

## పవిత్రమైన పండగల వేళ

## ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన విశ్వహిందూ పరిషత్**

**ఏ హిందూ వ్యతిరేక చర్య అని ఆరోపణ**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం ... అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు వెళ్లారని అన్నారు. బంధుమిత్రులతో కుటుంబమంతా సంతోషంగా పండగలు చేసుకునే మూడ్ (ఆలోచన) లో ఉన్నారని చెప్పారు.

## ఘనంగా మూలా నక్షత్ర దీపోత్సవం



**మల్దకల్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి డివిజన్):జోగులాంబ గద్వాల జిల్లా** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మూలా నక్షత్ర దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి,ఆధ్వర్యంలో అర్చకులు వాల్మీకి పూజారులు దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని దీపాలను వెలిగించారు. దసరా పండుగ వరకు అఖండ దీపారాధన చేయడం వల్ల సుభిక్షంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధీరేంద్ర దాస్,రమేష్ మధుసూదనాచారి పట్వారి అరవింద రావు,రుక్మాంగద రావు నాగరాజు శర్మ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు జనని ఆసుపత్రిని తనిఖీ చేసిన



**పెబ్బేర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** పెబ్బేరు మండల కేంద్రం సుభాష్ చౌరస్తాలో జనని ప్రైవేట్ ఆస్పత్రిలో సోమవారం జిల్లా అదనపు వైద్యాధికారి శ్రీనివాసులు సోమవారం తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోనూ ఉన్న మందులు, వైద్యుల రికార్డును పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన బాలిక రమ్య ఎక్సరే,ఓపి తదితర వివరాలను పరిశీలించారు, పెబ్బేర్ మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బాలిక ఇంటిని పరిశీలించి బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు పాపకు కడుపు నొప్పి ఎన్ని రోజుల నుంచి ఉందని తదితర వివరాలపై ఆరా తీసి వివరాలు సేకరిస్తున్నట్లు. అదనపు జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు.

## త్రిశక్తి అమ్మ ఆలయంలో

## తులాభారాలు, అక్షరాభ్యాసాలు

**కోరుట్ల :** తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు,సామూహిక అక్షరా భ్యాసాలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయనీలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ - తేజస్విని దంపతుల కుమారుడు షహ్షాన్ష్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.